
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
24, మే, 2026



## జూన్ 20న మెగా అదాలత్ లో పెండింగ్ కేసులను పరిష్కరించాలి

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు**

**నారాయణపేట జిల్లా బ్యూరో మే23 (జనంసాక్షి):** వచ్చేనెల జూన్ 20న జరిగే మెగా అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలని నారాయణపేట జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులు అన్నారు.శనివారం జరిగిన కోఆర్డినేషన్ మీటింగ్లో జూన్ 20న శనివారం జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబ డుననీ న్యాయమూర్తులకు, పోలీస్ అధికారులకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించా లని ముందుగా పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారు లు సద్వినియోగం చేసుకుం టే కేసులు త్వరగా పరిష్కార మై సత్వర న్యాయం అందు తుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా పరిష్కారం చేసుకో వాలి తెలిపారు. పరిష్కారం తగిన కేసులు యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగ తనం కేసులు, కరోనా సమయంలోని పెండింగ్ లో ఉన్న కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. తదుపరి ఎగ్జిక్యూషన్ పిటిషన్, క్రిమినల్ కాంపౌండ్డ బుల్ కేసులు సివిల్ కేసులు, సైబర్ క్రైమ్స్, ఎం ఐ ఆక్ట్ పెండింగ్ పెండింగ్ కేసుల గురించి




ఆరాదీశారు.అలాగే ఎం బి డబ్ల్యూ కేసులు, చార్జ్ షీట్ దాకలు చేసారా పెండిం గ్ లో ఉంటే త్యరగా ఎంక్వ యిరీ చేసి ఎగ్జిక్యూట్ చేయ మన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకొనెల తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా, పరిష్కారం పొందేలా చూడమని న్యాయమూర్తులకు,పోలీస్ అధికారులకు సూచించారు. రాజీమార్గం ద్వారా 80 నుంచి 95 శాతం వరకు రాజిమార్గం ద్వారా కేసులను పరిష్కరించాలని అధికారు లకు సూచించారు. కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బి సాయి మనోజ్ , జూనియర్ సివిల్ జుడ్గే కే అవినాష్, పోలీస్ అధికారులు, కోర్ట్ పోలీసులు పాల్గొన్నారు.

## గద్వాలలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు

**గద్వాల మే 23(జనంసాక్షి):**
భారత్ రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్య క్రమాన్ని విజయవంతం చేయడానికి గద్వాల జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి గద్వాల నియోజక వర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు అధ్యక్షత వహించగా జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జీలు మెట్టు శ్రీనివాస్,డా. ఆంజనేయ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేసీ ఆర్ రావాలి - కాంగ్రెస్ పోవాలి అనే నినా దంతో ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో చురు కుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలను నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయా లని సూచించారు.సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడు తుందని బూత్ స్థాయి నాయకులు యువ ఓటర్ల నమోదు,ఓట్ల మార్పులు చేర్పులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు సము



చిత గుర్తింపు ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గాన్ని సభ్యత్వ నమోదులో రాష్ట్రం లోనే ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యకర్తలంతా సమన్వ యంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, నాగర్‌దొడ్డి వెంకట రాములు, మాజీ జెడ్పిటిసిలు పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, బాసు శ్యామల,కౌన్సిలర్ టి.ఎన్.ఆర్ జగదీష్తో పాటు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పం చులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**వనపర్తి బ్యూరో మే23 (జనంసాక్షి):** వనపర్తి జిల్లా కేంద్రంలో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి సూచిం చారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డితో కలిసి శనివారం వనపర్తి పట్టణంలోని శ్రీనివాసపూర్‌లో రూ.7.50 కోట్ల (రూ.5 కోట్లు ఇప్పటికే మంజూరు కాగా, అద నంగా మరో రూ. 2.50 కోట్ల) వ్యయంతో నిర్మాణం లో ఉన్న ఇందిరా మహిళా సమాఖ్య భవనాన్ని పరి శీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ భవన నిర్మాణానికి సంబంధించిన ఇంజినీరింగ్ మ్యాప్‌ను పరిశీలించి, జరుగుతున్న నిర్మాణ పనులను అధికా



రుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం వద్ద నీరు నిల్వ కాకుం డా డ్రైనేజీ వ్యవస్థను సమర్థవంతంగా నిర్మించాలని, అలాగే కాంపౌండ్ వాల్ మరియు ఎలివేషన్ పను లను ఆకర్షనీయంగా, నాణ్యతతో చేపట్టాలని కలెక్టర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.భవన నిర్మాణం వల్ల ప్రభావితమవుతున్న వారికి ఇంటి స్థలాలు అందజేస్తామని ఎమ్మెల్యే అధికారులతో



మాట్లాడి హామీ ఇచ్చారు.అలాగే భవన నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.
పంచాయతీ రాజ్ ఈ ఈ విజయ్ మోహన్, డి ఈ లక్ష్మి నారాయణ, ఏ ఈ భాస్కర్, తహసీల్దార్ రమేష్ రెడ్డి, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## 25 నా ప్రజాపాలన మహిళా వారోత్సవాలు

**నారాయణపేట, మే23 (జనంసాక్షి):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 25న మహిళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధికారి రాజేందర్ గౌడ్ తెలిపారు. సందర్భంగా ఈ నెల 25వ తేదీ ఉదయం 8:30 గంటల నుండి పోషణ కార్యక్రమం లో భాగంగా నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపం లో ఉన్న పోలేపల్లి ఫంక్షన్ హాల్‌లో జిల్లా స్థాయి పోషణ కార్యక్రమం నిర్వహించబ డననీ తెలిపారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా లభించే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాల తయారీ ప్రదర్శన, తల్లులు, తండ్రులు, అంగన్ వాడీ టీచర్లు, ఆయాల మధ్య వంటల పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించడం,ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు పాటించడం, జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండడంపై సామూహిక పోషకా హార అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య శాఖతో సమన్వ యం చేసుకొని గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచ ర్లు, సూపర్వైజర్లు, సీడీపీఓలు, ఆశా కార్యకర్తలు, సంబంధిత అధికారులు నిర్దేశించిన సూచనల మేరకు తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రాధాన్యం

**- ప్రభుత్వ విప్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో మే 23(జనంసాక్షి ):** యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వారికి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో నిర్వహించిన క్రీడలు, యువత, పర్యాటక వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అభివృద్ధి చేసి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశపెడుతున్నామని చెప్పారు. డిగ్రీ కాలేజీలలో జాబ్ ఓరియెంటెడ్ కోర్సులను ప్రారంభించి యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు తగ్గినా, యువతకు నైపుణ్యాలు ఉంటే ఎక్కడైనా ఉద్యోగాలు పొందగలరనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే ఈ చర్యల ఫలితాలు కనిపిస్తున్నాయని తెలిపారు. విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తోందన్నారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులను నియమిస్తూ విద్యా ప్రమాణాలను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్, లా కాలేజీలు, ట్రిపుల్ ఐటీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, అడ్వాన్స్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. “తెలంగాణ రైజింగ్ విజన్ 2047” లక్ష్యంగా రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. యువతకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తున్నామని తెలిపారు.

## శిక్షణ పొంది నైపుణ్యం సాధించాలి

**నారాయణపేట మే23 (జనంసాక్షి):** సమ్మర్ క్రికెట్ క్యాంపును సద్వినియోగం చేసుకుని నైపుణ్యం సాధిం చాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మనో హర్ ప్రసాద్ గౌడ్ అన్నారు. నారాయణపేటలో హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్, మహబూబ్నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఈ శిక్షణ శిబిరాన్ని ఉపయో గించుకునే క్రీడా నాపుణ్యాన్ని మెరుగు పరుచుకుని జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. క్రీడాకారులకు స్నాక్స్ అందించారు.ఈ కార్య క్రమంలో సమర్ క్యాంప్ ఇంచార్జ్ రమణ, కోచ్ అజయ్, ప్రవీణ్ మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.



# బగ్గుమంటున్న సూర్యుడు - పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు పిట్టల్లారాల్తున్న జనాలు

- అర్ధ సెంచరీకి చేరువను పగటిపూట ఉష్ణోగ్రతలు
- ఎండ వేడి వడగాలుల దాడి నిప్పుల కొలిమిలా రాష్ట్రం
- అవసరం ఉంటేనే బయటికి రావాలి
- ఆరోగ్య సహాయకులు కునగోవర్ధన్



**నాగర్‌కర్నూల్, మే23 (జనంసాక్షి):** రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు తీవ్ర మైతున్న పరిస్థితులలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న పక్షం రోజులు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావర ణ కేంద్రం వారు హెచ్చరికలు జారీ చేస్తున్న సందర్భంగా ప్రతిక్షణం కీలకమని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే (ప్రాణాలకు ప్రమాదం) జరిగే అవకాశం ఉందని హెల్త్ అసిస్టెంట్ కూన గోవర్ధన్ సూచించారు. చాలామంది హీట్‌స్ట్రోక్‌ను (వడదెబ్బ) సాధారణ నీరసం డీహైడ్రేషన్ అనుకుంటారు. కానీ ఇది మెదడు గుండె, కిడ్నీల (మూత్రపిండాల) పైన వేగంగా ప్రభావంచూపి అత్యవసర పరిస్థితిని సృష్టిస్తుంది ఈ నేపథ్యంలో సంకేతాలను ముందే గుర్తించి వెంటనే చికిత్స ప్రారంభించాలి లేదంటే ప్రాణాలకే ప్రమాదంనేటి నుండి రానున్న పక్షం రోజులు అధిక వేడిగాలులు ఎండ తీవ్రతలు ఉక్కపోతలు అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం మెండుగా ఉందని తెలిపారు ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత మొదలై మధ్యాహ్నమయేసరికి నిప్పుల కొలిమి తలపిస్తుంది మధ్యాహ్నం ప్రధాన రహదారులని జనసంచారం లేక కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి నిన్న రాష్ట్ర వ్యాప్తంగా సగం జిల్లాల్లో 46 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి రాబోయే వారం రోజుల్లో 50 డిగ్రీస్ ఉష్ణోగ్రత (హాఫ్ సెంచరీ) నమోదయ్య అవకాశాలు మెండుగా ఉన్నాయి.

**వడదెబ్బ రాకుండా పాటించవలసిన జాగ్రత్తలు...**

తరచు వాటర్ కొద్దికొద్దిగ తాగుతూ ఉండాలి.(దాహం వేసిన వేయకపోయినా) మధ్యాహ్నం సమయంలో ఎండలో బయటకు వెళ్లడం మానుకోవాలి తప్పని పరిస్థితుల్లో (అనివార్యమైతేనే)బయటికి వెళ్ళవలసి వస్తే తలపాగా లేదా టోపీ మరియు కళ్ళకు సన్ గ్లాసెస్ ధరించాలి తేలికపాటి తెల్ల రంగు దుస్తులు ధరించాలి ఎక్కువ (అధిక)శారీరక శ్రమ చేయవద్దు కాఫీ టీ ఆల్కహాల్ తీసుకోవడం మానుకోవాలి పరగడుపున (కాళీ కడుపుతో) బయటకు వెళ్ళవద్ద కార్బోనేటెడ్ (తంసప్ పెప్సీ కోకోకోలా) మొదలగు ద్రావణాలకు దూరం ఉండాలి వేసవి కాలంలో ముఖ్యంగా నీటి శాతం అధికంగా ఉండే కర్బుజా వాటర్ మిలన్ జామ నిమ్మ కొబ్బరి నీళ్లు నిమ్మరసం ముఖ్యంగా నివాస ప్రాంతాలలో చల్లటి వాతావరణం సృష్టించుకోవాలి నీటి శాతం అధికంగా ఉండే తాజా కూరగాయలు ఆకుకూరలు భుజించాలి మధ్యాహ్నం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. మజ్జిగ తరచు తాగుతూ ఉండాలి. వడదెబ్బ లక్షణాలుఎక్కువగా దాహం వేస్తుంది తలనొప్పి తల తిమ్మిరిగా అనిపించడం అసలు చెమటలు రాకపోవడం అలసట శరీరం ఎర్రగా మారటం బలహీనత మూర్ఛ అపస్మారక స్థితిలో నీళ్ల విరేచనాలు మూత్రం రాకపోవడం ప్రధానంగా కనిపిస్తాయి వడదెబ్బకు గురైన వారు పాటించవలసిన నియమాలుఈట్ వేవ్స్ లో శరీరాన్ని కూలింగ్ చేయడమే కీలక ప్రక్రియ ఈట్ వేవ్స్ లో తొలి 5 నిమిషాలు చాలా కీలకం విపరీతమైన వేడి వల్ల గుండెపై భారం పెరుగుతుంది శరీరాన్ని చల్లపరచడానికి గుండె ఎక్కువ రక్తాన్ని పంపు చేయవలసి వస్తుందిచల్లని ప్రదేశంలో విశ్రాంతి ఇవ్వాలి చల్లని నీటితో శరీరాన్ని తుడవాలి మెడ సంకలు గజ్జలలో ఐస్ ప్యా క్ పెట్టాలి ఓ ఆర్ ఎస్ ద్రావణం లేదా నీరు త్రాగించాలి 108 వాహనానికి సమాచారం అందించి. సమీప ఆసుపత్రికి తరలించాలిప్రస్తుతము వేసవిదృష్ట యందు హీట్ స్ట్రోక్ సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులు అందుబాటులో ఉన్నాయి. వడదెబ్బకు గర్భిణీ స్త్రీలు గురైతే బరువు(లో బర్త్ వెయిట్ )తక్కువ పిల్లలు కాన్పులు ముందుగానే కావడం గర్భస్రావాలు (అబార్షన్స్) మొదలగు అనర్థాలకు దారి తీసే అవకాశం ఉంది అని తెలిపారు.

హీట్ వేవ్స్/వడగాలులు రావటానికి ముఖ్య కారణం అర్బనైజేషన్ ఎలినో ఎఫెక్ట్ గ్లోబల్ వార్మింగ్ పారిశ్రామికరణ ముఖ్య కారణం వడగాలుల వల్ల జిడిపి (గ్రాస్ డొమెస్టిక్ ప్రోడక్ట్) పైన తీవ్ర ప్రభావం ఉంటుంది కార్మికులు ఎక్కువ సమయం తీవ్రమైన ఎండల వల్ల పనిగంటలు/వర్కింగ్ అవర్స్ తగ్గి జిడిపి పడిపోతుంది 50శాతం జిడిపి హీట్ వేవ్స్ ఎక్స్పోజర్ వర్కర్స్ నుండే వస్తుంది. కాబట్టి ఎండలు తగ్గేవరకు బయట తిరగవద్దని వాతావరణ శాఖ హై అలర్ట్ జారీ చేసినందున ప్రజలు ఆరోగ్య సమస్యల బారిన పడకుండా ఉండాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు.

## కూలిపోయిన బ్రిడ్జ్కి.. తాత్కాలిక మరమ్మత్తులు



**నిజాంపేట, మే23 (జనంసాక్షి):** గత ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షానికి మెదక్, కామారెడ్డి సరిహద్దు గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి పూర్తిగా కూలీపోయింది. సరిహద్దు గ్రామాలైన నంద గోకుల్ - ఇస్సానగర్ గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బందిగా తయారయ్యాయి. ప్రయాణికుల ఇబ్బందుల దృశ్య సర్పంచ్ భాను ప్రకాష్ రెడ్డి కూలిపోయిన బ్రిడ్జి వద్ద భారీ పైపులను ఏర్పాటు చేసిన పైనుండి మొరంపోసి తాత్కాలిక రోడ్డు రవాణా సౌకర్యం కల్పించారు. బ్రిడ్జ్‌కు తాత్కాలిక మరమ్మత్తు చేపట్టడంతో ఇరు గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గోపాల్‌పేటలో

## 72 ఎద్దుల రక్షణ ఇద్దరు వ్యక్తుల అరెస్ట్!

- బక్రీద్ సందర్భంగా హైదరాబాద్‌కు తరలిస్తుండగా పట్టివేత



**రేవల్లి, మే23 (జనంసాక్షి):** గోపాల్ పేట మండల పరిధిలోని బుద్ధారం గ్రామం సమీపంలో శనివారం తెల్లవారుజామున పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 72 ఎద్దులను పట్టుకున్నారు. కంటైనర్ హెచ్ ఆర్ 55 ఏఏ 02 20 నంబర్ గల వాహనంలో పశువులను కుక్కి హైదరాబాద్‌కు తరలిస్తుండగా పోలీసులు భగ్నం చేశారు. పోలీసులను చూసి డ్రైవర్ వసీం అక్రమ్ పారిపోగా, కంటైనర్‌లో ఉన్న క్లీనర్లు కైఫ్ ముహమ్మద్, అబ్దుల్ నవాజ్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారితో పోలీసులు వివరాలు సేకరించగా రాబోయే బక్రీద్ పండుగ కోసం అనంతపూర్ మార్కెట్ నుండి ఈ ఎద్దులను కొనుగోలు చేసి తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. కానిస్టేబుల్ రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గోపాల్‌పేట ఎస్ఐ డి.శశిధర్ తెలిపారు.

## నేటి నుంచి ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవాలు



**నిజాంపేట, మే23 (జనంసాక్షి):** నేటి నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మ, జమదగ్ని మునిరాజుల కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నారని గౌడ సంఘం సభ్యులు తెలిపారు. నిజాంపేట మండలం నందగోకుల్ గ్రామంలో గల ఎల్లమ్మ కల్యాణ వారోత్సవాలు నేటి సాయంత్రం పోచమ్మ బోనాలు, 25వ తేదీ ఎల్లమ్మ బోనాలు, 26వ తేదీ ఎల్లమ్మ, జమదగ్ని మునిరాజుల కళ్యాణ వేడుకలు జరగనున్నాయని, కళ్యాణం అనంతరం అమ్మవారి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ జిల్లా కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్ చారి



**వెల్దండ, మే23 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ ఉమ్మడి మహబూబ్నగర్ కో ఆర్డినేటర్‌గా బ్రహ్మశ్రీ అందోజు శ్రీనివాస చారిని నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు నౌండ్ల సంతోష్ చారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మశ్రీ అండోజు శ్రీనివాస చారి ఎన్నో సంవత్సరాలుగా సంఘ సేవ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ, ఆపదలో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించి మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. వారు మరింతగా సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించాలని భావించి ఈ సముచితమైన బాధ్యతను అప్పగించినట్లు తెలిపారు.నూతనంగా ఎంపికైన వారికి పలువురు నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశ్విని కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ సుభాష్ చంద్రబోస్, జాతీయ వ్యవహారాల అధ్యక్షులు బ్రహ్మశ్రీ రామ్ రాజ్, జాతీయ యువజన విభాగం అధ్యక్షులు బ్రహ్మశ్రీ దిలీప్ కుమార్ శర్మ, జాతీయ అడ్వైజరీ కమిటీ సభ్యులు బ్రహ్మశ్రీ చిన్మయ చారి తదితరులు తెలిపారు.

## రెండురోజులలో ధాన్యాన్ని అన్లోడింగ్ చేయిస్తాం

- జిల్లా అదనపు కలెక్టర్ వినోద్ కుమార్
- రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్



**వీపనగండ్ల, మే24 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో వరి ధాన్యాన్ని నిల్వ చేయడానికి వివిధ గ్రామాల నుండి వరి ధాన్యాన్ని తీసుకువచ్చిన లారీలు, ట్రాక్టర్లు కిలోమీటర్ల మేరకు నిలిచిపోయిన విషయం తెలుసుకున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ వినోద్ కుమార్ హుటాహుటిన గోదామును సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ హమాలీలను పిలిచి రెండు రోజులలో ధాన్యాన్ని అన్లోడింగ్ చేస్తామని మాటిచ్చారు. గోదాం అధికారులతో మాట్లాడుతూ హమాలీలను ఎక్కువ పిలిచి ధాన్యాన్ని త్వరగా గోదాంలోకి దించాలని ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు మండల తహసిల్దార్ ఖాజా మైనుద్దీన్ ఉన్నారు. రైతులకు అధికారులు అంటి వసతులు అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హమాలీలను ఎక్కువ మందిని పిలిపించి రెండురోజులలో వ్యవసాయం మార్కెట్ గోదాంలోకి ధాన్యాన్ని అన్లోడింగ్ చేయిస్తామని అన్నారు.

## జడ్చర్లలో స్వైన్ ఫ్లూ కలకలం

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకాంత్



**జడ్చర్ల, మే23 (జనంసాక్షి):** జడ్చర్ల పట్టణంలోని నిమ్మబాయి గడ్డ ప్రాంతంలో స్వైన్ ఫ్లూ అనుమానిత కేసు వెలుగుచూడటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. దీనిపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తక్షణమే స్పందించారు. శనివారం జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకాంత్, ఎపిడెమాలజిస్ట్ యుగంధర్ సంయుక్తంగా బాధితుడి గృహాన్ని సందర్శించారు. అనంతరం స్వైన్ ఫ్లూ నిర్ధారణ కోసం శాంపిల్‌ను సేకరించి హైదరాబాద్‌లోని ఐపీఎం ల్యాబ్‌కు పంపించారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బంది నిమ్మబాయి గడ్డ పరిసరాల్లోని 50 ఇళ్లలో ముమ్మర సర్వే నిర్వహించారు. స్థానికులలో ఎవరికైనా జ్వరం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఆయాసం వంటి లక్షణాలు ఉన్నాయా అని తనిఖీ చేయగా, ఎవరికీ ఎలాంటి లక్షణాలు లేవని తేలింది. జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివకాంత్ మాట్లాడుతూ ప్రజలు ఎవరు కూడా భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, అయితే వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ మను ప్రియ, ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ సుచరిత, ఏఎన్ఎం భాగ్యమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ కింద పనిముట్ల పంపిణీ

**నారాయణపేట, మే23 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం లోని మోనేశ్వర చారి అనే విశ్వ కర్మ కు పి ఎం విశ్వకర్మ పథకం కింద ద్రవపత్రంతో పాటు 30 వేల విలువగల పనిముట్లు మంజూరు అయ్యాయి. వాటిని జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ఆర్థికంగా చేయూత నిస్తున్నదని అన్నారు.కేంద్ర ప్రభుత్వం పనిముట్లతో పాటు ఆర్థిక సహాయం అందిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు అనేక పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే.ప్రభాకర్, బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, నాయకులు నక్క సత్యనారాయణ, నరేందర్, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాల మాత్రమే అమ్మాలి

**- టాస్క్ ఫోర్స్ అధికారులు**



**అయిజ, మే23 (జనంసాక్షి):** విత్తన దుకాణ దారులు నాణ్యమైన విత్తనాలనే రైతులకు అమ్మాలని వ్యవసాయ అధికారులు తెలిపారు. అయిజ మండలంలో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సాంకేతిక వ్యవసాయ అధికారి అలంపూర్ శ్రీ సుబ్బారెడ్డి, మండల వ్యవసాయ అధికారి, జనార్దన్, అలాగే అయిజ ఎస్సై కేటి మల్లేష్ సంయుక్తంగా అయిజ పట్టణంలోని విత్తన దుకాణాలను మరియు వెంకటాపురం స్టేజిలో ఉన్న విత్తన దుకాణాలను తనిఖీలు నిర్వహించినారు. రైతులకు తప్పనిసరిగా బిల్లు వేసి విత్తనాలను అమ్మకాలు చేయాలని ఆదేశించినారు. అలాగే లూజు విత్తనాలను గాని, కాలం చెల్లిన విత్తనాలనుగాని అమ్మిన యెడల కఠిన చర్యలు తీసుకోబడతయాని హెచ్చరించారు. రైతులు విత్తన సమస్యలు ఏవైనా ఎదురైతే, వ్యవసాయ అధికారిని సంప్రదించి తగు సూచనలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గోదాంలోకి దించుకొని ధాన్యం గోసపడుతున్న రైతు

**- కనీస సౌకర్యాలు కల్పించడం లేదని రైతుల ఆవేదన**





**వీపనగండ్ల, మే 24 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెటింగ్ గోదాంలో ధాన్యాన్ని నిల్వ చేయడానికి వచ్చిన వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నట్లు రైతులు అంటున్నారు. ఈ సందర్భంగా రైతు సోదరులు మీడియా మిత్రులతో మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుండి మండల కేంద్రంలోని వ్యవసాయ గోదాంలోకి ధాన్యం నిల్వ చేయడానికి వచ్చామని కానీ ఇప్పటివరకు హమాలీల కొరత వలన ధాన్యాన్ని గోదాంలోకి దించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాతావరణం అనుకూలించక అకాల వర్షాలు కురిస్తే మా ధాన్యం తడిచిపోతే మాకు దిక్కు ఎవరని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఉండడానికి సరైన వసతులు లేవని, కనీసం త్రాగడానికి నీరు కూడా లేదని బాధను వ్యక్తం చేశారు. అధికారులు రైతులను పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతు సోదరులు అన్నారు. ధాన్యాన్ని దించుకోకపోవడానికి అధికారులను రైతులకు కారణం అడగగా సరియైన సమాధానం ఇవ్వలేదని రైతులు అంటున్నారు. ధాన్యాన్ని గోదాంలో దించుకోవడానికి ఇబ్బందులను గురిచేస్తే రైతులు అందరం కలిసి ధర్నా నిర్వహిస్తామని అన్నారు. విషయం తెలుసుకున్న అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మార్కెటింగ్ వ్యవసాయ బోధనను సందర్శించగా రైతులు తమ సమస్యను విన్నవించుకోవడంతో రెండు రోజులలో ధాన్యాన్ని గోదాంలోకి అన్లోడింగ్ చేయిస్తామని అన్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో రైతు ముంగిళో శాస్త్రవేత్తలు కార్యక్రమం




**శ్రీరంగాపూర్ మే 22 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్ మండలం, వనపర్తి జిల్లా వెంకటాపూర్ గ్రామంలో రైతుల కోసం "రైతు ముంగిళో శాస్త్రవేతాలు" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు మరియు వ్యవసాయ నిపుణులు పాల్గొన్నారు. ప్రధాన శాస్త్రవేత్త డా. టీ. రామ్ ప్రకాశ్ ఎస్ ఎస్ ఏ సి సన్‌హెంప్, పిల్లి పేసర,మరియు జీలుగ,వంటి పంటలను పుష్పనిర్వాణ సమయంలో వృద్ధి చేసుకొని మట్టిలో కలపడం ద్వారా మట్టిలో పోషకతత్వాన్ని, ఉత్పాదకతను పెంచవచ్చని, మట్టి నిర్మాణం మెరుగుపడుతుందని వివరించారు. ఆయన హరిత ఎరువులు గ్రీన్ మనరింగ్, మరియు ఆకుల మిళితం గ్రీన్ లీఫ్ కార్పొరేషన్, పద్ధతులు మట్టికి ముఖ్యమైన నైట్రోజన్, ఫాస్పరస్, పొటాష్ వంటి పోషకాలను అందించడంలో సహాయపడతాయని ఫార్మర్ ఫ్రెండ్లీ ఉదాహరణలతో వివరించారు.

డా. కె. కవిత, మట్టిలోని పోషకాల పరీక్ష ఆధారంగా నైట్రోజనియస్ ఎరువులను సిఫార్సు ప్రకారం ఉపయోగించుకోవడం ద్వారా పంటల ఆరోగ్యం మరియు ఉత్పాదకత పెరుగుతుందని రైతులకు వివరించి, పంటల రొటేషన్, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయ ప్రక్రియలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర గౌని భారతి, వైస్ సర్పంచ్ సమేలు, ఎంపీఓ,ఎం. హైమావతి ఏఈఓ అనూష, హెచ్ ఈ ఓ పి. శిరీష పంచాయతీ సెక్రెటరీనాగమ్మ, మరియు వెంకటాపూర్ గ్రామంలోని పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## యువత ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



**వనపర్తి బ్యూరో మే 23 (జనంసాక్షి):** ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక యువజన, క్రీడా వారోత్సవాల సందర్భంగా మే 1వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వనపర్తి జిల్లా నుంచి జాబ్ మేళాలో వివిధ ప్రైవేటు కంపెనీలలో ఉద్యోగాలు సాధించిన 17 మందికి ప్రొవిజనల్ అపాయింట్మెంట్ ఆర్డర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన యువతకు కలెక్టర్, ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. అలాగే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా, యువజన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఫుట్‌బాల్, వాలీబాల్, హాకీ తదితర క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు ఎంతో అవసరమని, ఫిట్‌నెస్‌ను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా మార్చుకోవాలని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పర్యాటకశాఖ కు సంబంధించిన బ్రాండింగ్ కిట్లను కలెక్టర్, ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్యా నాయక్, జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి శ్రామిక శక్తే మూల స్తంభం

**- కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది**
**- టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**



**హత్నూర, మే23 (జనంసాక్షి):** దేశాభివృద్ధిలో శ్రామిక వర్గం పాత్ర ఎంతో కీలకమైనదని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. కార్మికులకు వేతనాలు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండలంలోని గుండ్లమాచునూర్ గ్రామ శివారులో గల పారిశ్రామిక ప్రాంతంలో వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులను శనివారం వారు కలుసుకున్నారు. అలాగే కార్మికుల సమక్షంలో,పార్టీ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశాభివృద్ధికి శ్రామిక శక్తే మూల స్తంభమని వారు అభిప్రాయ పడ్డారు. కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వారు చెప్పారు. గత బిఆర్ఎస్ పాలకులు దోపిడికి తెగబడి కార్మికుల సంక్షేమాన్ని గాలికొదిలేశారని వారు విమర్శించారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు వేతనాల పెంపు ఎంతో ఊరటనిస్తుందని వారన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని వారు తెలిపారు. రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు తో పాటు జూన్ మొదటి వారంలో అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్ లు ఇవ్వనున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె కృష్ణ,గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి,టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి హకీమ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మణిదీప్,నాయకులు వరిగుంతం కృష్ణ,సందీప్, ఆంజనేయులు,రంజిత్ రెడ్డి,నరసింహారెడ్డి,అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ మక్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా లయన్ తంగిడి నాగరాజు

**- సెక్రటరీగా లయన్ రమేశ్ రావు, కోశాధికారిగా లయన్ అంబాదాస్**
**- 2026 - 2027 సంవత్సరానికి నూతన కార్యవర్గ ఎంపిక**




**మక్తల్, మే 23 (జనంసాక్షి):** లయన్స్ క్లబ్ మక్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా తంగిడి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికలో పాస్ట్ రీజియన్ చైర్మన్ లయన్ రమేశ్ రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, సభ్యులు అందరూ కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026–27 సంవత్సరానికి గాను లయన్స్ క్లబ్ మక్తల్ భీమా నూతన అధ్యక్షుడిగా తంగిడి నాగరాజు, సెక్రటరీ గా రమేశ్ రావు, కోశాధికారిగా అంబాదాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సభ్యులందరూ నూతన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. డిస్ట్రిక్ట్ 320ఏ లో మక్తల్ లయన్స్‌క్లబ్‌కు ప్రత్యేక స్థానం ఉందని, సేవా కార్యక్రమాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్న అతి కొద్ది లయన్స్ క్లబ్‌లలో మక్తల్ క్లబ్ కూడా ఉందని, ఇదే సాంప్రదాయాన్ని నూతన కమిటీ కూడా కొనసాగించాలని కోరారు. అనంతరం 2025–26 కమిటీ ప్రస్తుత అధ్యక్షుడు సత్యాంజనేయులు, సెక్రటరీ అంజన్ కుమార్, కోశాధికారి ఆడెం సత్యనారాయణ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి, అతి త్వరలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఏర్పాటు చేసి, బాధ్యతలు అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాస్ట్ రీజియన్ చైర్మన్ డాక్టర్ శ్రీరామ్, సీనియర్ సభ్యులు బి.కొండయ్య, కోళ్ల వెంకటేష్, అనుగొండ శ్రీనివాస్, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ మణికంఠ గౌడ్, సభ్యులు సుకన్య శేఖర్, సాయి జ్యోతి వెంకటయ్య, వట్టం రతన్ కుమార్ గుప్తా, కిరణ్, అశోక్, పాపిరెడ్డి, రఘురాం, అరుణ టీచర్, సుజాత టీచర్, జయశ్రీ టీచర్, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై యుగేందర్ రెడ్డిని సన్మానించిన సర్పంచ్



వెల్దండ, మే23 (జనంసాక్షి): వెల్దండ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డిని మండలంలోని బొల్లంపల్లి గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందోజు శ్రీనివాస్ చారి, కొమ్ము రవి, జక్కుల పెద్దయ్య, రామాంజనేయులు, కొర్ర శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని కోరుతూ సిపిఎం బైక్ యాత్రను విజయవంతం చేయాలి



మాగనూర్ (జనంసాక్షి): మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని కోరుతూ ఈనెల 25న జరుగు సిపిఎం బైక్ యాత్రను విజయవంతం చేయాలి. మాగనూరు మండల పరిధిలోని కొత్తపల్లి నుండి తాళంకేరి, కొత్తపల్లి నుండి దుప్పల్లి ప్రస్తుతం ఉన్న బండ్ల బాటలు, నక్ష లో ఉన్న బాటలను మట్టి రోడ్లుగా మార్చాలని సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. మాగనూరు మండల కేంద్రం ఎన్ హెచ్ 167 నుండి వర్కూరు నేరడగం మీదిగా ఉజెల్లి బైరంపల్లి వరకు రోడ్డు మరమ్మత్తులు చేసి డబల్ రోడ్డు నిర్మాణం చేయాలని మాట్లాడారు. బీటీ రోడ్ల నుంచి గ్రామాలకు ఉన్న, వ్యవసాయ పొలాలకు వెళ్లే దారులను ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పరచాలని కోరుతూ మే 25 సోమవారం రోజు మక్తల్ నుంచి ఉదయం 9 గంటలకు బైక్ యాత్ర ప్రారంభమవుతుందని సిపిఎం మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు, తెలిపారు. 15 రోజుల్లో వర్షాకాలం ప్రారంభమైతే ఇంకా రోడ్డుపై ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు భరత్ కుమార్, కొత్తపల్లి వడ్డే రాజు, భూమానంద్, మారెప్ప, ఆనంద్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## దండుపల్లి చౌరస్తా వద్ద గులాబీ నేతల రాస్తారోకో

- కాంగ్రెస్ నాయకుల ధాన్యమే కొనుగోలు
- ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం విఫలం వంటేరు ప్రతాప్ రెడ్డి
- జాతీయ రహదారి నిర్బంధం చేస్తామని హెచ్చరిక



మనోహరాబాద్ మే23 (జనంసాక్షి) : దండుపల్లి చౌరస్తా వద్ద గులాబీ నేతలు ధాన్యం కొలుగోలు నిర్లక్ష్యాన్ని ఎండ కడుతూ రాస్తారోకో నిర్వహించారు రైతులు కార్యకర్తలతో చేసిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది మనోహరాబాద్ మండల పరిధిలోని దండుపల్లి కొనుగోలు కేంద్రం వద్ద బారాస నేతలు రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

## హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- అడ్డాకుల హిందూ యువకుల పిలుపు

అడ్డాకుల మే 23 ( జనం సాక్షి): హిందూ సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా వచ్చే నెల అడ్డాకుల మండల కేంద్రంలోని సంతబజారులో నిర్వహించనున్న హిందూ ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు, హిందూ యువకులు పిలుపునిచ్చారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు 2 లక్షల విరాళం



నంగునూరు, మే 23, (జనంసాక్షి): నంగునూరు మండలం తిమ్మాయిపల్లి , మధిర గ్రామం భాషయి గూడెం గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అభ్యర్థన మేరకు తిమ్మాయి పల్లి గ్రామానికి చెందిన బెజగం నర్మద రవీంద్ర ప్రసాద్ , శనివారం రోజు 2 లక్షల రూపాయలు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు మాట్లాడుతూ తిమ్మాయిపల్లి గ్రామ అభివృద్ధి కోసం సహకరించిన బెజగాం నర్మదా రవీంద్ర ప్రసాద్‌కి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేర్యాల రాజు ఉప సర్పంచ్ కలకుంట్ల యాదగిరి, చల్లారం రమేష్ రెడ్డి, జింకల కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేట ఐకెపి కార్యాలయం ఎదుట వివోఏల ఆందోళన



పెద్ద శంకరంపేట మే23 (జనంసాక్షి): తమకు వేతనాలు పెంచాలని కోరుతూ పెద్ద శంకరంపేట ఐకెపి కార్యాలయం ఎదుట వివోఏలు శనివారం తమ నిరసన వ్యక్తం చేశారు.. ఐకెపిలో పనిచేస్తున్న తమకు సీసీలుగా పదోన్నతులు కల్పించాలని.. తమకు జీతాలు ప్రభుత్వం వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమాశ్రీ పథకం వర్తింపచేయాలని. ట్యాబులు అందించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వివోఏలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగాలలో చిరుత కలకలం.. దూడపై దాడి చేసి హతం



లింగాల, 23మే (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం మల్లోని కె.సి శివారులో శనివారం తెల్లవారుజామున చిరుత పులి సంచారం కలకలం రేపింది. తండాకు చెందిన బీక్యం సేకరయ్య తన వ్యవసాయ పొలంలో ప్రతిరోజులాగే పశువులు, దూడలను కట్టేసి ఇంటికి వెళ్లగా, ఈరోజు ఉదయం వెళ్లి చూడగా ఆవు దూడపై చిరుత పులి దాడి చేసినట్లు గుర్తించారు. దీంతో గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ విజయకృష్ణ వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. చిరుత పులి అడుగు జాడలను గుర్తించి, అది అడవిలోకి వెళ్లేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అదేవిధంగా గ్రామస్తులు రాత్రి వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని, చిన్నపిల్లలను అప్రమత్తంగా ఉంచాలని, పశువులను భద్రమైన ప్రదేశాల్లో కట్టేయాలని ఫారెస్ట్ అధికారులు సూచించారు. అడవి ప్రాంతాలకు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు.

## జనగణన పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ప్రచార రథం



జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ అర్బన్ మే 23(జనంసాక్షి): జనగణన సందర్భంగా పూర్తి సమాచారం ఇచ్చి సహకరించండి జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి. జనగణనకు ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారం ఇచ్చి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. జనగణన అన్ని రకాల అభివృద్ధికి ముఖ్యమని, జనగణలో ప్రతి కుటుంబం వారి వివరాలను తెలియజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని శనివారం మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జండా ఊపి ప్రారంభించారు. 2027 జన గణనలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ , ఈ నెల 11 నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వచ్చి జనాభా వివరాలు సేకరణ ప్రారంభించారని, ఇందుకు జిల్లాలోని ప్రజలందరూ సరైన, పూర్తి సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు. జనాభా వివరాల సేకరణ కేవలం జనాభా లెక్కలకు ఉద్దేశించి మాత్రమేనని కలెక్టర్ స్పష్టం చేశారు. జనగణనలో ఇండ్లకు సంబంధించిన వివరాలతో పాటు, కుటుంబాల వివరాలు సమర్పించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. జనగణన పై ప్రజలకు అవగాహన కల్పిం చేందుకు ఉద్దేశించిన ప్రచార రథం జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి జనగణన పై ప్రజలకు అవగాహన కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రజలందరూ జనగణనకు సహకరించాలని పునరుద్ఘాటించారు. డి.ఆర్.ఓ రామిరెడ్డి, సిపిఓ రవీందర్, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## దశబ్దాల కల నెరవేర్చిన మంత్రి వాకిటి



నర్వ, 23మే (జనంసాక్షి): నర్వ మండలంలోని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో దశాబ్దాల కల సాకారం దిశగా జక్కన్నపల్లి బీటీ రోడ్డు పనుల పరిశీలన తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్, వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నర్వ నుండి జక్కన్నపల్లి గ్రామం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణ రెడ్డి మండల నాయకులు జక్కన్నపల్లి గ్రామ ప్రజలు కలిసి పరిశీలించారు. దాదాపు కొన్ని దశాబ్దాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న రహదారి కల త్వరలో నెరవేరబోతుండటంతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది, ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బీటీ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ సందర్భంగా చెన్నయ్యసాగర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బీటీ రోడ్డు పూర్తయితే జక్కన్నపల్లి గ్రామానికి రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామ అభివృద్ధికి కొత్త ఊపు రానున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు బద్దిపల్లి రాజారెడ్డి మండల నాయకులు, బీసం రామ కృష్ణ వెంకట్రామిరెడ్డి నర్వ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్, గ్రామ యువకులు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## దండుపల్లి చౌరస్తా వద్ద గులాబీ నేతల రాస్తారోకో

- కాంగ్రెస్ నాయకుల ధాన్యమే కొనుగోలు
- ధాన్యం కొనుగోలు లో ప్రభుత్వం విఫలం వంటేరు ప్రతాప్ రెడ్డి
- జాతీయ రహదారి నిర్బంధం చేస్తామని హెచ్చరిక



మనోహరాబాద్ మే23 (జనంసాక్షి): దండుపల్లి చౌరస్తా వద్ద గులాబీ నేతలు ధాన్యం కొలుగోలు నిర్లక్ష్యాన్ని ఎండ కడుతూ రాస్తారోకో నిర్వహించారు. రైతులు కార్యకర్తలతో చేసిన ధర్నా తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది మనోహరాబాద్ మండల పరిధిలోని దండుపల్లి కొనుగోలు కేంద్రం వద్ద బారాస నేతలు రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.

## వెంకటాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**- ధర్మకర్త పట్వారి ప్రసాద్ రావు పంతులు ఆధ్వర్యంలో...**



**కొల్చారం, మే23, (జనంసాక్షి):** కొల్చారం మండలం వెంకటాపూర్ గ్రామంలో వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త పట్వారి ప్రసాద్ రావు పంతులు ఆధ్వర్యంలో లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శని, ఆదివారాలు రెండు రోజులు నిర్వహిస్తామని గ్రామ సర్పంచ్ సుజాత షేకులు తెలిపారు. శనివారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామికి అభిషేకము అలంకరణ కళ్యాణం మహోత్సవం, ఆదివారం గోపాల కాలువలు సత్యనారాయణ స్వామివ్రతం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పట్వారి ప్రసాదరావు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ప్రతి సంవత్సరం జేష్ట వైశాఖమాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు స్వామివారి ఆశీస్సులు ప్రతిఒక్కరిపైన ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డ్ మెంబర్లు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## అంబట్‌పల్లి సర్వే నం.471 భూమిపై అధికారుల దృష్టి - గ్రామస్థుల సమక్షంలో విచారణ



**లింగాల 23 మే (జనంసాక్షి):** లింగాల మండలం అంబట్ పల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 471 పోరంబోకు భూమి గురించి పక్క గ్రామం(రాయవరం)వాసులు అట్టి భూమిని అసైండ్ కమిటీ లేకుండా స్వాధీనం చేసుకుంటున్న క్రమంలో మొన్న 21/5/2026 నాడు మం ఆర్ పి యస్ జిల్లా నాయకులు మొలకల చిన్న బంగారయ్య మరియు బాబు, అశోక్, మండల బి యస్ పి సీనియర్ నాయకులు గిరిబాబు మరియు దళితుల సమక్షంలో యం. ఆర్ ఓ కి వినతి పత్రం అందజేయడం తెలిసినదే. అట్టిమేరకు ఈరోజు మండలం యం ఆర్ ఓ, ఆ రై మేడం గ్రామ వి ఆర్ ఓ శివానంద్ దృష్టిసారించి అంబట్ పల్లి గ్రామ సింగల్ విండో చైర్మన్ హన్మంత్ రెడ్డి గారు, గ్రామ ఉపసర్పంచ్ మల్లేష్ గారు మరియు BRS పార్టీ గ్రామధ్యక్షులు సిధాపురం రాజేష్, బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మాదవులు గౌడ్ మరియు దళితులు చింతకింది వెంకటేష్, గాంధీ, శంకర్, రవిశీదర్ సమక్షంలో (యాంక్వేరి) పరిశీలించడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన తాసిల్దార్ ప్రభుదాస్



**పెద్ద శంకరంపేట మే23 (జనంసాక్షి):** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని జూకల్ కొత్తపేట బూరుగుపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెద్ద శంకరంపేట మండల తాసిల్దార్ ప్రభుదాస్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత రైస్ మిల్లర్లకు లారీలలో వెంట వెంటనే ధాన్యాన్ని పంపించాలని లారీలు కొడత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి మహిళా మృతి

**మాగనూర్ (జనంసాక్షి):**మాగనూరు మండలం ఉజ్జల్లి గ్రామంలో సరిత (22) అనే మహిళ పురుగుల మందు తాగి మృతి చెందింది. అపస్మారక స్థితిలో ఉన్న సరితని మక్తల్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా డాక్టర్లు పరీక్షించి చనిపోయిందని చెప్పారు. వివరాల్లోకి వెళ్ళగా కర్ణాటక రాష్ట్రం యాదగిరి జిల్లా జేగిరం మండలం వడ్వాట్ గ్రామానికి చెందిన బసవలింగమ్మ హనుమంతు రెండవ కూతురిని మాగనూరు మండలంలోని ఉజ్జల్లి గ్రామానికి కావాలి అనిల్ తో 15 నెలల క్రితం పెళ్లి జరిగింది. కట్నం కింద నగదులు, నాలుగు తులాల బంగారం హోండా షైన్ బైక్ ఇచ్చామని మృతురాలి తల్లిదండ్రులు చెబుతున్నారు. ఇచ్చిన కట్నం చాలదని తమ కూతుర్ని వేధించి కొట్టి పుట్టింటికి పంపించేవాడని సర్ది చెప్పి కాపురానికి పంపించేవారమని వారు తెలిపారు. ఈ క్రమంలోనే శుక్రవారం సాయంత్రం మీ కూతురు గడ్డి మందు తాగిందని చెప్పారని తీరా వచ్చి చూస్తే ఆస్పత్రిలో శివమై ఉందని కన్నీరు మున్నీరుగా విలపించారు. కట్నం కోసమే తన కూతుర్ని అల్లుడు చంపాడని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కావున నా కూతురిపై వారి అదనపు కట్నం కోసం శారీరాక మానసిక వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి చనిపోయింది. నా కూతురు మరణానికి పై వారే కారణమని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని మృతురాలి తల్లిదండ్రులు చెప్పగా ఏఎస్ఐ మన్నన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రాంకి సంస్థ వారి సహకారం



**నర్వ 23మే (జనంసాక్షి):** మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాలతో మక్తల్ నియోజకవర్గం నర్వ మండలంలోని ఉందెకోడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాంకీ సంస్థ ఎచ్డిఎఫ్సి వారి సహకారంతో జిమ్ ఆక్టివిటీస్ వ్యాయామం పరికరాలు ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలొ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్య, వైద్యం,అంగన్వాడీలు గ్రామాన్ని డెవలప్మెంట్ చేసే విధంగా రాంకీ సంస్థ వారి పూర్తి సహకారం అందించాలని సంస్థ చైర్మన్ విజయ్ కుమార్‌ను కోరడం జరిగింది. గ్రామస్తులు రాంకి సంస్థవారికీ ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంకీ సంస్థ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ నాయకులు,ప్రజలు యువత, తదితరులు పాల్గొనడం జరిగింది.

## డాక్టరేట్ పురస్కారం పొందిన సామాజిక విద్యావేత్త సదానందం గౌడుకు ఘన సన్మానం



**కల్వకుర్తిరూరల్, మే23, (జనంసాక్షి):** మలిదశ తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక విద్యావేత్త అయిల్ సదానందం గౌడుకి యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీచేచెన్నై లోని భారతీయ విద్యా భవన్ లో మే 17 ఆదివారం రోజునగౌరవ డాక్టరేట్ పురస్కారంలి పొందిన సందర్భంగా కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,కౌన్సిలర్స్ కల్సి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. తలకొండపల్లి మండలం, చెన్నంపల్లి గ్రామంలోని సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన సదానందం గౌడు ప్రభుత్వ హస్టల్లో మంచిగా చదువుకోని ప్రసిద్ధ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఏ,ఎంఫిల్, బిఎ డి,సెట్, ఫస్టు క్లాసులో పట్టాపొందారు. విద్యా రంగంలో గత 26 ఏండ్లుగా లెక్చరర్‌గా వారు చేసిన సేవలు, పర్యావరణ పరిరక్షణకై చేసిన కృషి, సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు అందజేశారని ఆనంద్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో కౌన్సిలర్ రామరాజు, శ్రీకాంత్ రెడ్డి, గణేష్ యాదవ్, చిత్తారి శ్రీను, నిజాముద్దీన్, హరికృష్ణ,దున్న భాస్కర్ పుస్తకాల రాహుల్, సురేష్, శివ పాల్గొన్నారు.

## వాల్మీకి మండల అధ్యక్షుడు గోవింద్‌ను పరామర్శించిన బాసు హనుమంతు నాయుడు



**కేటీదొడ్డి, మే23 (జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు, ఉపాధ్యాయుడు గోవిందు ఆరోగ్య పరిస్థితిని బీఆర్ఎస్ పార్టీ జిల్లా ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు శనివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న టీచర్ గోవిందు.. ప్రస్తుతం కర్నూలులోని విశ్వభారతి ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు.

ఈ విషయం తెలుసుకున్న హనుమంతు నాయుడు శనివారం ఆస్పత్రికి చేరుకుని ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గోవిందు బెడ్ వద్దకు వెళ్లి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయనకు చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి, అందుతున్న వైద్య సేవలను, ఆరోగ్యం మెరుగుపడటానికి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గోవిందుకు మెరుగైన వైద్యం అందించాలని, ఆయన త్వరగా కోలుకునేలా చూడాలని వైద్యులను కోరారు. హనుమంతు నాయుడు వెంట పార్టీ స్థానిక నాయకులు చక్రధర్ రావు, గాజులపాడు రఘురెడ్డి, వెంకటేష్ నాయుడు, సోమశేఖర్ రెడ్డి, గాజుల కృష్ణ ఉన్నారు.

## సంగాయి పేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**- మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి**

**కొల్చారం, మే 23,(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వావిద్యాలం నిర్వహిస్తున్న రైతులు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమని కూల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో గ్రామ సర్పంచ్ పుర్రె కాంతమ్మ ప్రభాకర్ ఉప సర్పంచ్ వడ్ల నందుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తెలిపారు. వ్యవసాయ విశ్వావిద్యాలయానికి చెందిన రాజేంద్రనగర్ హైదరాబాద్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్. ప్రమీల వివిధ పంటలో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్యం పద్ధతుల గురించి వివరించారు. వరిలో నరుమాడిలో యాజమాన్యం, నీటి యాజమాన్యం గురించి వివరిస్తూ వ్యవసాయ విశ్వావిద్యాలం వారు రూపొందించిన సన్న రకాలు వంటి సన్న విత్తనాలును పండించవలసిందిగా సూచించారు.పత్తి మరియు మొక్కజొన్న పంటలలో వచ్చే కలుపు చీడపిడాల గురించి వివరిస్తూ పంట మార్పిడి పద్ధతిని పాటించాలని సూచించారు. అలాగే జీవ నియంత్రనా పద్ధతులను కూడా వివరించడం జరిగింది. పచ్చి రొట్టె ఎరువులు గురించి వివరిస్తూ జనుము,జీలుగా వంటి విత్తనాలను రైతు తన సొంత భూమిలో ఒక మడిలోనైనా పండించి దానిని రాబోయే పంటకాలానికి విత్తనంగా ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు తమకున్న సందేహాలను నివృత్తి పరచుకోవడంతోపాటు.. పంట మార్పిడి చేయడం తమకు ఇష్టమైనప్పటికీ కోతుల బెడద వల్ల కొంతవరకు ముందడుగు వేయలేక పోతున్నాను అని చెప్పడం జరిగింది మరియు మొక్కజొన్న జొన్న పొద్దు తిరుగుడు వంటి పంటలు వేసిన రైతులు తమకు కొనుగోలు కేంద్రాలు కొంతవరకు దగ్గరలో ఉండేలాగా ఏర్పాటు చేయవలసిందిగా



ప్రభుత్వాన్ని కోరడం జరిగింది, ప్రస్తుతం కొనుగోలు అవుతున్న వరి పంటల గురించి మరియు.. వరి పంట కొనుగోలు పూర్తికాగానే తమ అకౌంట్లోకి డబ్బులు వచ్చినట్లు రైతులు చెప్పడం జరిగింది అలాగే మక్కాజొన్న, జొన్న పంటలకు కూడా రావలసిందిగా రైతులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మెన్ వెంకటరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన కలెక్టర్



నారాయణపేట జిల్లా బ్యూరో మే23 (జనం సాక్షి): నారాయణ పేట జిల్లా ఉట్కూర్ మండల కేంద్ర సమీపంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉట్కూర్ సమీపంలో ఫీడర్ ఛానెల్ పనుల వద్దకు వెళ్లిన కలెక్టర్ అక్కడ ఉపాధి కూలీలతో మాట్లాడారు. వేసవి దృష్ట్యా కూలీలు ఉదయం 5:30 వరకు పనికి రావాలని, ఎండ తీవ్రత పెరిగే లోపు మళ్ళీ తిరిగి ఇంటికి వెళ్లవచ్చని కూలీలకు ఆమె సూచించారు. రోజుకు ఎంత కూలీ పడుతుందని వారిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీలకు కనీస వసతి సదుపాయాలు కల్పించాలని, తాగునీరు తరచూ తీసుకునేలా కూలీలకు చెప్పాలని ఏపీవోకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఉట్కూర్ పెద్ద గ్రామ పంచాయతీ అని, ఉపాధి హామీ పనికి కనీసం 150 మంది అయినా ఉండాలని ఏ.పీ.వోను ఆదేశించారు.మండలంలోని వల్లంపల్లి, బిజ్వార్, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో ఉపాధి పనులలో కూలీల సంఖ్య చాలా తక్కువ ఉందని, సోమవారం నుంచి కూలీల సంఖ్య పెంచేలా చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓకు సూచించారు. ఉపాధి హామీ పనులు, కూలీల సంఖ్యా వివరాల రోజువారీ నివేదికను తనకు పంపించాలని కలెక్టర్ డిఆర్డిఏ వెంకటే రాములును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూర్ సర్పంచ్ రేణుకా భరత్, ఎంపీవో, ఏపీవో తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- 137 మంది యువతకు జాబ్ ఆఫర్ లెటర్లు అందజేత
- అదనపు కలెక్టర్ పాండు





సంగారెడ్డి ప్రతినిధి, మే23 (జనంసాక్షి): యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పాండు అన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 8న నిర్వహించిన జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలకు ఎంపికైన 137 మంది అభ్యర్థులకు కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పాండు జాబ్ ఆఫర్ లెటర్లను అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. జాబ్ మేళాల ద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలను యువతకు చేరువ చేస్తున్నామని తెలిపారు. యువత తమ విద్యార్హతలు, నైపుణ్యాలకు అనుగుణంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కేవలం ఉద్యోగం పొందడం మాత్రమే కాకుండా విధుల్లో క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తే మరింత మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ఉద్యోగాల్లో చేరిన యువత తమ కుటుంబాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడటంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం తుల్జా రాం నాయక్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా చెట్లతో ప్రజల ఇక్కట్లు



మానంపాడు, మే23 (జనంసాక్షి): అలంపూర్ తాలూకా మానంపాడు పరిధిలోని పలు గ్రామాలలో, ఈదురు గాలులకు కంప చెట్లు గాలికి పడి ఉన్నాయి. ఇది ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బంది కరంగా మారిందని ప్రజలు కోరుతున్నారు. అమరవాయి పెద్ద ఆముదాలపాడు రహదారిలో ప్రధానంగా ప్రతినిత్యం ప్రజలు ఈ ద్వార గుండానే వెళ్లాలి. ద్విచక్ర వాహనదారులకు, ఆటో నడిపే వ్యక్తులు నిరంతరం వీరంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులు రోడ్ల సంబంధించిన అధికారులు తక్షణమే చర్యలుతీసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ యువకులు తేజా, ప్రదీప్,నాగరాజ్, రవి, తదితర సంబంధిత గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అవగాహన కార్యక్రమం



జోగులాంబ గద్వాల్, మే23(జనంసాక్షి): జోగులాంబ గద్వాల్ జిల్లా కేటీదొడ్డి మండలం కేటీదొడ్డి గ్రామంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి వి. శ్రీ రమ్య గారు రైతులకు 6 ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఖరీఫ్ పంటల యాజమాన్యం, యూరియా వినియోగం తగ్గించడం, మట్టి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించి వాటి ఆధారంగా ఎరువులు వాడడం, నీటి సద్వినియోగం వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా వరిలో అధిక దిగుబడి రకాలు, సస్యరక్షణ చర్యలు మరియు సుస్థిర వ్యవసాయ పద్ధతులపై రైతులకు సూచనలు అందించారు. టీచింగ్ అసోసియేట్ ఎం. మోతీలాల్ గారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, పచ్చిరొట్ట ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే మల్చింగ్, సమగ్ర వ్యవసాయ విధానాలను రైతులు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు గ్రామ సర్పంచ్ డి. నారాయణ, నాయకులు ఉరుకుందు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

- కార్మికుల వేతనాలు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



వెల్దుర్తి మే23 (జనంసాక్షి): మండల కేంద్రమైన వెల్దుర్తిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల వేతనాలను పెంచిన నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి,రాష్ట్ర ఫిషర్మన్ కార్యదర్శి తలారి మల్లేష్, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుధా కర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, డైరెక్టర్ నల్లచెరువు కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ధాతృత్వాన్ని చాటుకున్న క్లాస్మేట్స్



నంగునూర్ మే23 (జనంసాక్షి): గత వారం రోజుల క్రితం రాంపూర్ గ్రామానికి చెందిన గోపి హార్ట్ఎటాక్‌తో మరణించడు విషయం తెలుసుకున్న అతని క్లాస్ మెంట్స్ తల కొంత పోగుచేసి 34 వేల ఆర్థిక సహాయం గోపి కుటుంబానికి అందజేశారు గోపికి భార్య లలిత ఇద్దరు కుమారులు ఉన్నారు ఈ కార్యక్రమంలో అతని క్లాస్మేన్స్ రేపాక రవీందర్ రెడ్డి, రంగు రమేష్, చామంతుల కనకరాజు, లింగం బస్వారాజు రాములు, గంగుల రవి, తాళ్లపల్లి శ్రీనివాస్, గోక రాంరెడ్డి, కృష్ణమూర్తి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి కులం ఎంతో వారికంత వాటా

- బహిరంగ సభను విజయవంతం చేయండి
- జిల్లా నాయకులు బోయిని సదన్ మహారాజ్



కోహెడ మే23 (జనంసాక్షి): సామాజిక న్యాయం – రాజ్యాధికారం సాధనే ధ్యేయంగా, "ఎవరి కులం ఎంతో వారికంత వాటా" అనే నినాదంతో బీసీ ఎస్సి,ఎస్టీ – జేఏసీ జిల్లా కమిటీ అధ్వర్యంలో జూన్ 5 వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హై స్కూల్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించిన కర పత్రికను మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ ఎస్సి ఎస్టీ-జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ఎవరి కులం ఎంత ఉందో వారి జనాభా లెక్కల ప్రకారం వారికి అన్ని రంగాలలో సమాన వాట దక్కాలని డిమాండ్ చేస్తూ ఈ సభను నిర్వహిస్తున్నట్లు సదన్ మహారాజ్ తెలిపారు. ఈ సభకి ముఖ్య అతిథిగా బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ హాజరు అవుతారని ఆయన తెలిపారు. జూన్ 5 వ తేదీ సాయంత్రం 4 గంటలకు సిద్దిపేటలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలో (సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణం) జరిగే ఈ బహిరంగ సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు, జేఏసీ కోహెడ నాయకులు కట్ల అంజిబాబు, మహంకాళి సురేష్, చిట్యాల శంకర్, వేల్పుల రాజు, చంద్రమౌళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

## మూడు కోట్ల విలువ గల భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి విరాళంగా అందజేత..

- అభినందనలు తెలిపిన అధికారులు, గ్రామ ప్రజలు



సదాశివపేట మే 23 (జనంసాక్షి): సదాశివపేట మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కుటుంబం ప్రభుత్వ ఆసుపత్రికి కోట్ల విలువైన భూమిని గిఫ్ట్ డీడ్ ద్వారా ప్రభుత్వానికి అప్పగించింది. దాదాపు 65 ఏళ్ల క్రితం గ్రామంలోని పేద ప్రజల వైద్య అవసరాల కోసం ఈ భూమిని ఆసుపత్రికి కేటాయించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఆ భూమికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ పత్రాలను అమరేందర్ రెడ్డి అధికారులకు అందజేశారు. ప్రజా సంక్షేమం కోసం విలువైన భూమిని ప్రభుత్వ ఆసుపత్రికి అందజేయడంపై గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం పంతులు, ఇందూరి రమేష్, కల్వగురి ప్రభు, కొండాపురం రమేష్, గండే వీరన్న, ఇందూరి సదాశివుడు, పల్లె జగదీశ్వర్, గుండ్ల శివకుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు కఠిన చర్యలు

**- ఎస్సై కురుమూర్తి**

**- అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ పట్టివేత నమోదు చేసిన పోలీసులు**





**కల్వకుర్తిరూరల్, మే23, (జనంసాక్షి):** కల్వకుర్తి పట్టణంలోని రఘుపతిపేట, రామగిరి నుంచి నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ను కల్వకుర్తితిరుపతి హైవేపై శనివారం ఉదయం పట్టుకున్నట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. రామగిరి ప్రాంతం నుంచి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న TS 31 T 2997 నంబర్ గల టిప్పర్‌ను తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి టిప్పర్ యజమాని సురేష్ తో పాటు డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అక్రమ ఇసుక రవాణాకు గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## తెలంగాణ పాలీసెట్-2026 ఫలితాల్లో

## సిఎన్ఆర్ విద్యార్థిని వన్మై రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించింది



**నాగర్ కర్నూల్, మే 23 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా కేంద్రంలోని వన్మై రెడ్డి 120కి 120 మార్కులు సాధించి రాష్ట్ర టాపర్‌గా నిలిచింది. శనివారం విడుదలైన ఫలితాల్లో సిఎన్ఆర్ విద్యాసంస్థకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది. క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని వ్యవస్థాపకులు భాస్కర్‌రావు, చంద్రకళ తెలిపారు. వన్మై విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. విద్యార్థినిని సయ్యద్ ఫసియోద్దిన్, వెంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ హాజీరా, ఉపాధ్యాయ బృందం అభినందించారు. స్టేట్ టాపర్ విజయం సందర్భంగా పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.

## ఏదుల రిజర్వాయర్ ముంపు బాధితుల ఖాతాలో డబ్బులు జమ!

**- ఒక్కొక్కరికీ ?12.54 లక్షల పరిహారం**

**- హర్షం వ్యక్తం చేసిన ముంపు గ్రామ బాధితులు**

**- విలేకరుల సమావేశంలో వనపర్తి జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు గోపాల్ పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్య శిలా రెడ్డి**

**రేవల్లి, మే 23 (జనంసాక్షి):** పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద ఇళ్లు, భూములు కోల్పోయిన రేవల్లి మండల పరిధిలోని బంద రాయిపాకుల , కొంకలపల్లి, ఏదుల రిజర్వాయర్ల ఆర్అండ్ఆర్ బాధితులకు ఎట్టకేలకు న్యాయం జరిగింది. గతంలో నిలిచిపోయిన బ్యాలెన్స్ పేమెంట్‌కు సంబంధించిన నిధులను ప్రభుత్వం విడుదల చేయడంతో, శుక్రవారం సాయంత్రానికే బాధితుల ఖాతాల్లో నిధులు జమ అయ్యాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు రేవల్లి మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శనివారం రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనపర్తి జిల్లా కార్యదర్శి వాడల పర్వతాలు, ఉమ్మడి గోపాల్ పేట మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్య శీలా రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశమై నిధుల మంజూరు వివరాలను వెల్లడించారు. ?ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రాజెక్టుల కోసం సర్వస్వం కోల్పోయిన రైతులకు, బాధితులకు పరిహారం అందించడమే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమన్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న నిధుల నుండి గ్రామానికి చెందిన ముగ్గురు ముఖ్య లబ్ధిదారులు జమ్మల రాంరెడ్డి, మిద్దె లక్ష్మణ్ కుమార్, శివకుమార్‌లకు ఒక్కొక్కరికీ రూ. 12,54,000 చొప్పున పరిహారం నేరుగా ఖాతాల్లో జమ కావడం పట్ల బాధితులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తమకు సహకరించిన ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే మేఘారెడ్డికి గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇంకా గ్రామస్తులకు రావలసిన 460 ప్లాట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరలోనే పరిష్కరిస్తాం అనే హామీ ఇచ్చారు. గ్రామంలో ముంపునకు గురై 11 ఏళ్లు గడుస్తున్నా ఇంకా 460 నివాస ప్లాట్లు పెండింగ్‌లోనే ఉన్నాయని, వాటి సమస్యను కూడా త్వరగా తేల్చాలని గ్రామ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ధూపం రాజు, ఉపసర్పంచ్ సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్‌లో ఇరుక్కుపోయిన కారు



**నాగర్‌కర్నూల్, మే23 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ పట్టణంలోని నల్లవెల్లి రోడ్డులో మోహన్ డెకరేషన్ పక్కన ఓ కారు మ్యాన్ హోల్‌లో ఇరుక్కుపోయింది. మ్యాన్‌హోల్ కనిపించకపోవడంతో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. ఘటనతో కొంతసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. స్థానికుల సహాయంతో కారును బయటకు తీసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ప్రమాదకరంగా తెరిచి ఉన్న మ్యాన్‌హోల్‌లపై మున్సిపల్ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎంఆర్ సి కేంద్రానికి చేరుకున్న రాత నోటు పుస్తకాలు



**మల్దకల్ మే 23(జనంసాక్షి):** మండల కేంద్రంలోని 2026-27 నూతన విద్యా సంవత్సరానికి గాను మల్దకల్ మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత,జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులకు పంపిణీ చేసే ఉచిత నోట్ పుస్తకాలు మండల వనరుల కేంద్రానికి చేరుకున్నాయని మండల విద్యాశాఖాదికారి జి సురేష్ తెలిపారు.జూన్ 12వ తేదీబడులు తెరిచే నాటికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నోటు రాత పుస్తకాలనుఎంఆర్ సిలకు పంపిణీ చేయడానికి చేరాయి.మొత్తం 36 వేల నోటు పుస్తకాలను వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## భక్తులతో నిండిన శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయం

**మల్దకల్, మే23 (జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ తిమ్మప్ప స్వామి వారిని దర్శించుకున్నారు.దేవాలయ వ్యవస్థాపక వంశీయుడు శ్రీకృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో దేవాలయానికి వచ్చిన భక్తులకు అన్నదాన సత్రంలో పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, అర్చకులు రవిచారి, కర్ణం చంద్రశేఖర రావు, ఆలయ సిబ్బంది, పూజార్లు తదితరులు పాల్గొన్నారు.

## మన ఊరు - మన లైబ్రరీ కార్యక్రమానికి శ్రీకారం

**- విద్యాధికారికి వినతి పత్రం అందజేత**



**ఉర్కొండ మే23, (జనంసాక్షి);** ఉర్కొండ మండలంలోని ప్రతి గ్రామంలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని మండల విద్యాధికారి అబ్దుల్ రహీంకు కవి,రచయిత రామ్ పెరుమాండ్ల వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోనీ ప్రతీ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయబోతున్నామని అందరూ సహకరించాలని ,ప్రతీ ఒక్కరూ సామాజిక స్పృహ కలిగి అక్షర చైతన్యం పెంపొందించేలా ప్రతీ గ్రామంలో పఠనం వృద్ధి చెందాలని కోరారు. త్వరలోనే ప్రతీ గ్రామంలో మన ఊరు - మన లైబ్రరీ అనే నినాదంతో ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువకుల సమక్షంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని రచయిత రామ్ తెలిపారు.

## వీబిజిరామ్‌జి చట్టం రద్దుకై పోరాడుదాం..

అమరచింత ఆత్మకూరు జనం సాక్షి మే 23 తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు యస్. అజయ్.సి ఐ టి యు జిల్లాసహాయకార్యదర్శి యస్. రాజు లు ఆత్మకూరు మండలం లోని బాలకిష్ట పూర్ బౌన్సింగ్ తాండ లోశనివారం నాడు మాట్లాడుతూ. ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు గత రెండు నెలలుగా కూలీపని చేసినడబ్బులు రాకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రతిరోజు ఉపాధి పని ప్రదేశంలో రెండు పూటల ఫోటో క్యాప్చర్ తీసే విధానంను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అడవులలో పనులు జరగడం వల్ల నెట్వర్క్ రాకపోవడంతో కూలీలు ఎంతో దూరం నుంచి వచ్చిన ఫోటోకాప్చర్ రాకపోవడంతో వెనుతిరిగి ఆరోజుపూర్తిగా పని కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని. నెట్వర్కు రానిప్రదేశంలో ఆఫ్లైన్ అటెండెన్స్ కు అవకాశం ఇవ్వాలనికోరారు. పని ప్రదేశంలో మంచినీటి వసతి ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ. తట్ట బుట్ట ఫస్ట్ ఎయిడ్ బాక్స్ పారలు. టెంట్లు సరపరచేయాలనీ కోరారు. కొలతల పద్ధతిని రద్దుచేసి రోజు కూలి600 ఇవ్వాలని ఏడాదికి 200 ఉపాధి పని దినాలను కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ పథకం స్థానంలో కొత్తగా తెచ్చిన స్కీంను రద్దుచేసి పాత పద్ధతిలోనే కేంద్రం 90 శాతం. రాష్ట్రం 10% నిధులను భరించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమి లేని.పె దలకు ఏడాదికి యిచ్చే 12000.కు నిధులు ఇవ్వాలని కోరారు .పని ప్రదేశంలో టెంట్లు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ కోరారు . ఈ కార్యక్రమం లొ మన్యం నాయక్. సాంతమ్మ. లక్ష్మమ్మ జాముున. గడ్డం నాగేంద్రమ్మ. శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ యూరియా వాడండి భూసారం పెంచండి : వ్యవసాయ శాస్త్రవేత్త నవత

**వీపనగండ్ల, మే24 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్రోనామీ విభాగానికి చెందిన శాస్త్రవేత్త డా.ఎన్.నవత రైతులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. తక్కువ యూరియా వాడటం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలిపారు. అధిక మోతాదులో యూరియా వినియోగించడం వల్ల నేలసారం తగ్గిపోవడంతో పాటు పంటల నాణ్యత దెబ్బతింటుందని వివరించారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించడం ఉత్తమమని సూచించారు. అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా రైతులకు అదనపు ఆర్థికభారం పడుతుందని తెలిపారు. అవసరమైన మోతాదులో మాత్రమే రసాయనాలను వినియోగిస్తే అధిక దిగుబడితో పాటు నాణ్యమైన ఉత్పత్తి లభిస్తుందని చెప్పారు. పంట మార్పిడి విధానాలను పాటించడం ద్వారా నేలలో పోషకాలు సమతుల్యంగా ఉండి చీడపీడల సమస్యలు తగ్గుతాయని వివరించారు. వరి తర్వాత పప్పుధాన్యాలు, నూనె గింజల పంటలు సాగు చేయడం వల్ల నేల సారం పెరుగుతుందని తెలిపారు.మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన, వినియోగదారుల డిమాండ్ ఉన్న రకాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. సాగునీటిని పొదుపుగా వినియోగించడం అత్యంత అవసరమని పేర్కొంటూ,వర్షపు నీటి సంగ్రహణ, తక్కువ నీటితో సాగు పద్ధతులను అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతులు నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా





పర్యావరణ పరిరక్షణకు దోహదపడతాయని తెలిపారు. జీవామృతం, ఘన జీవామృతం, బయోఫెర్టిలైజర్ల వినియోగాన్ని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కల్వరాల గ్రామ సర్పంచ్ బండారు రాముడు, గ్రామ సర్పంచ్ పార్వతి, ఏఈఓలు అభిలాష్, మహేష్, అభ్యుదయ రైతు ఎస్.రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకట రాజయ్య, పాల్గొన్నారు. రైతులు అడిగిన పలు సందేహాలకు శాస్త్రవేత్తలు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు.

# ఖిల్లా రైతుల సంబరాలు

- గణప సముద్రం రిజర్వాయర్ భూ నిర్వాసితులకు నిధులు విడుదల
- సీఎం రేవంత్, ఎమ్మెల్యే మేఘారెడ్డికి రుణపడి ఉంటామన్న రైతులు





**ఖిల్లా ఘనపురం (జనంసాక్షి) :** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న గణప సముద్రం రిజర్వాయర్ భూ బాదితుల నష్ట పరిహారం అందింది. శుక్రవారం అర్ధరాత్రి నుండి రైతుల ఖాతాలో నిధులు జమయ్యాయి. గత ఏడేళ్ల క్రితం గణప సముద్రం రిజర్వాయర్ కోసం భూమిని కోల్పోయన రైతులు నష్ట పరిహారం కోసం వేచిచూశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని ఖిల్లా రైతులకు భరోసా కల్పిస్తూ గత ప్రభుత్వం ఇస్తున్న భూ బాదితుల నష్ట పరిహారం కంటే ఎక్కువే ఇప్పించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ హామీ మేరకు నిధులు విడుదల కావడంతో ఖిల్లా రైతుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మెగారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు టి సాయి చరణ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. డిసిసి ఉపాధ్యక్షులు టి. సాయి చరణ్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రిజర్వాయర్‌లో భూమిని కోల్పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 42,13,74,661, కోట్ల నిధులు విడుదల చేసిందన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ఎలాంటి అనుమతుల్లేకుండా గణప సముద్రం రిజర్వాయర్ పనులు చేపట్టిందని, అప్పటినుంచి రైతులకు న్యాయం జరగలేదని గుర్తుచేశారు. ఎన్నికలకు ముందు 2023లో జీవోను తెచ్చి ఎకరాకు ఐదు లక్షలు ఇచ్చేందుకు పూనుకున్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవ తీసుకుని రైతులకు మెరుగైన పరిహారం ఇప్పించేందుకు కృషి చేశారని వివరించారు. ప్రతి రైతుకూ ఎకరాకు 12.60 లక్షల ఇచ్చేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, ఆగారం ప్రకాష్, సింగల్ విండో ఉపాధ్యక్షులు క్యామ రాజు, దిశ కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్, లచ్చిరెడ్డి, గంజాయి రమేష్, క్యామ శ్రీరాములు, వార్డు సభ్యులు లింగ స్వామి, సుంకరి ఆంజనేయులు, గిరి, అక్కరి వెంకటేష్, సురేందర్ రెడ్డి,అజీమ్, ముజాహీద్, గౌస్, షాపూర్ ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం

**నల్లమద్ది సురేందర్ రెడ్డి**



ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మా ఎమ్మెల్యే మెగారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం. గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు మోస పూరిత మాటలు చెప్పి కాలం గడుపుతూ వచ్చారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నికలలో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అందుకే ఎప్పటికైనా ఆయన వెంటే మేముంటాం.

### ఆనందం కనిపిస్తోంది

**సుంకరి ఆంజనేయులు**



రైతుల పక్షపాతిలు ఎమ్మెల్యే మెగారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు టి సాయి చరణ్ రెడ్డిల కృషి ఫలించింది. గణప సముద్రం రిజర్వాయర్ భూ బాదితులకు అండగా నిలిచేందుకు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడారు. సీఎం ఒప్పించడంతో రైతుల కండ్లల్లో ఆనందం కనిపిస్తోంది.

# ప్రతి గర్భిణీ తల్లి తెలుసుకోవాల్సిన గర్భధారణ సమస్య

**గర్భధారణ అనేది తల్లి, బిడ్డ ఇద్దరి ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి ఉత్సాహం, నిరీక్షణ, జాగ్రత్తతో కూడిన పర్యవేక్షణతో నిండిన ఒక పరివర్తనాత్మక ప్రయాణం. చాలా గర్భాలు సజావుగా సాగినప్పటికీ, కొన్ని సమస్యలు ఊహించని విధంగా తలెత్తవచ్చు. ప్రతి గర్భిణీ తల్లి తెలుసుకోవలసిన అటువంటి ఒక సమస్యే ప్రీఎక్లాంప్సియా. ఇది రక్తపోటు బహుళ అవయవ వ్యవస్థలను ప్రభావితం చేసే, గర్భధారణకు సంబంధించిన ఒక తీవ్రమైన రుగ్మత.**




ప్రీఎక్లాంప్సియా సాధారణంగా గర్భధారణ 20వ వారం తర్వాత వస్తుంది. అధిక రక్తపోటుతో పాటు, అవయవాలు, ముఖ్యంగా మూత్రపిండాలు, కాలేయం దెబ్బతిన్న సంకేతాలు దీని ముఖ్య లక్షణాలు. దీనికి చికిత్స చేయకపోతే, అది తల్లికి, అభివృద్ధి చెందుతున్న బిడ్డకు తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. అందువల్ల, ముందుగా గుర్తించడం, సకాలంలో వైద్య సంరక్షణ పొందడం చాలా కీలకం.

ప్రీఎక్లాంప్సియాకు ఖచ్చితమైన కారణం పూర్తిగా తెలియకపోయినప్పటికీ, ఇది ప్లాసెంటాలోని రక్తనాళాల అసాధారణ అభివృద్ధి ఫలితంగా వస్తుందని నమ్ముతారు. ఇది తల్లి, బిడ్డ మధ్య రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది, దీనివల్ల తల్లి హృదయ, రోగనిరోధక వ్యవస్థలలో అనేక మార్పులు సంభవిస్తాయి. ఈ పరిస్థితి తేలికపాటి నుండి తీవ్రమైనదిగా ఉండవచ్చు. కొంతమంది మహిళల్లో, లక్షణాలు క్రమంగా అభివృద్ధి చెందవచ్చు, మరికొందరిలో, ఈ వ్యాధి వేగంగా ముదిరిపోవచ్చు. ప్రీఎక్లాంప్సియా కొన్నిసార్లు స్పష్టమైన లక్షణాలు లేకుండా సంభవించవచ్చు కాబట్టి, ఈ పరిస్థితిని ముందుగానే గుర్తించడంలో సాధారణ ప్రసవపూర్వ తనిఖీలు కీలక పాత్ర పోషిస్తాయి.

### ఎవరికి ప్రమాదం ఉంది?

ప్రీఎక్లాంప్సియా ఏ గర్భిణీ స్త్రీకైనా రావచ్చు, కానీ కొన్ని కారకాలు ఈ పరిస్థితి వచ్చే అవకాశాన్ని పెంచుతాయి. వాటిలో ఇవి..

**మొదటి గర్భం**

ఒకటి కంటే ఎక్కువ మంది పిల్లలు పుట్టడం (కవలలు లేదా ముగ్గురు)

**గత గర్భధారణలో ప్రీఎక్లాంప్సియా చరిత్ర ఉండటం, దీర్ఘకాలిక అధిక రక్తపోటు, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, ఊబకాయం, తల్లి వయస్సు 35 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండటం, కుటుంబంలో ప్రీఎక్లాంప్సియా చరిత్ర ఉండటం..**

లూపస్ వంటి కొన్ని ఆటోఇమ్యూన్ రుగ్మతలు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రమాద కారకాలు ఉన్నంత మాత్రాన ఒక మహిళకు ప్రీఎక్లాంప్సియా వస్తుందని చెప్పలేము, కానీ గర్భధారణ సమయంలో నిశితంగా పర్యవేక్షించడం అవసరం.

### హెచ్చరిక సంకేతాలు, లక్షణాలు

ప్రీఎక్లాంప్సియాతో ఉన్న సవాళ్లలో ఒకటి ఏమిటంటే, కొంతమంది మహిళలు మొదట్లో పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నట్లు భావించవచ్చు. అయితే, ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడని లక్షణాలు ఇవి:

నిరంతర తలనొప్పి, ముఖం, చేతులు లేదా పాదాలు వాపు, శరీరంలో నీరు చేరడం వల్ల అకస్మాత్తుగా బరువు పెరగడం, దృష్టి మసకబారడం, కాంతి మినుకుమినుకు మంటున్నట్లు కనిపించడం, లేదా తాత్కాలికంగా దృష్టి కోల్పోవడం, పొత్తికడుపు పైభాగంలో నొప్పి, ముఖ్యంగా కుడి వైపు పక్కటెముకల కింద, గర్భం రెండవ భాగంలో వికారం లేదా వాంతులు, ఆయాసం, మూత్ర విసర్జన తగ్గడం, క్రమం తప్పకుండా రక్తపోటును కొలవడం, మూత్ర పరీక్షలు చేయడం వల్ల, లక్షణాలు స్పష్టంగా కనిపించక ముందే ప్రీఎక్లాంప్సియాను గుర్తించడంలో తరచుగా సహాయపడుతుంది.

### ఇది ఎందుకు ప్రమాదకరం?

చికిత్స చేయని ప్రీఎక్లాంప్సియా తీవ్రమైన సమస్యలకు దారితీస్తుంది. తల్లికి, ఇది మూర్ఛలు (ఎక్లాంప్సియా అని పిలుస్తారు), పక్షవాతం, కాలేయ నష్టం, మూత్రపిండాల వైఫల్యం, రక్తం గడ్డకట్టడంలో అసాధారణతలు, ప్లాసెంటల్ అబ్రప్షన్– అంటే గర్భాశయం నుండి మాయ (ప్లాసెంటా) అకాలంగా వేరుపడే పరిస్థితి– వంటి ప్రమాదాలకు దారితీయవచ్చు. శిశువుకు, మాయ (ప్లాసెంటా) ద్వారా రక్త ప్రసరణ తగ్గడం వల్ల ఆక్సిజన్, పోషకాల సరఫరా పరిమితం కావచ్చు. ఇది శిశువు ఎదుగుదల సరిగా లేకపోవడం, తక్కువ బరువుతో పుట్టడం, నెలలు నిండకుండానే పుట్టడం, తీవ్రమైన సందర్భాల్లో, చనిపోయిన శిశువు జననం వంటి వాటికి దారితీస్తుంది. సమస్యల తీవ్రత అనేది, ఈ పరిస్థితి ఎంత త్వరగా మొదలైంది. దానిని ఎంత సమర్థవంతంగా నిర్వహించారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

### నిర్ధారణ, నిర్వహణ

పెరిగిన రక్తపోటు రీడింగ్‌లు, మూత్రంలో ప్రోటీన్ ఉండటం లేదా అవయవాల పనితీరులో లోపానికి సంబంధించిన ఆధారాల ఆధారంగా వ్యాధిని నిర్ధారిస్తారు. అదనపు పరీక్షలలో రక్త పరీక్షలు, మూత్ర విశ్లేషణ, పిండం పెరుగుదల స్కాన్‌లు, శిశువు క్షేమాన్ని పర్యవేక్షించడం వంటివి ఉండవచ్చు. నిర్వహణ అనేది పరిస్థితి తీవ్రత, గర్భధారణ దశపై ఆధారపడి ఉంటుంది. తేలికపాటి కేసులలో నిశిత పర్యవేక్షణ, జీవనశైలిలో మార్పులు, తరచుగా ప్రసవపూర్వ తనిఖీలు అవసరం కావచ్చు. మహిళలు తమ రక్తపోటును క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవాలని, ఏవైనా కొత్త లక్షణాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని సూచించవచ్చు. మరింత తీవ్రమైన కేసులలో, ఆసుపత్రిలో చేరడం అవసరం కావచ్చు. రక్తపోటును నియంత్రించడానికి, సమస్యలను నివారించడానికి మందులు సూచించవచ్చు. ఒకవేళ ఈ పరిస్థితి తల్లి లేదా శిశువు ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తే, గర్భధారణ పూర్తి కాలానికి చేరకపోయినా, ముందస్తు ప్రసవం అత్యంత సురక్షితమైన ఎంపిక కావచ్చు.

### ప్రీఎక్లాంప్సియాను నివారించవచ్చా?

ప్రీఎక్లాంప్సియాను నివారించడానికి ఖచ్చితమైన మార్గం ఏదీ లేనప్పటికీ, ఈ ప్రమాదం వచ్చే అవకాశం ఉన్న మహిళల్లో కొన్ని చర్యలు ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడవచ్చు. వాటిలో ఇవి ఉన్నాయి: ముందుగా నిర్ణయించిన అన్ని ప్రసవపూర్వ అపాయింట్‌మెంట్లకు హాజరు కావడం, గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో ఆరోగ్యకరమైన బరువును పాటించడం, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను సమర్థవంతంగా నిర్వహించడం, సమతుల్య మరియు పోషకమైన ఆహారాన్ని అనుసరించడం, ఆరోగ్య సంరక్షణ నిపుణుల సలహా మేరకు శారీరకంగా చురుకుగా ఉండటం, వైద్యుడు సిఫార్సు చేసినప్పుడు, ఎంపిక చేసిన అధిక-ప్రమాద గర్భాలలో తక్కువ-మోతాదు ఆస్పిరిన్‌తో సహా, సూచించిన మందులను తీసుకోవడం,

ప్రపంచవ్యాప్తంగా తల్లి, నవజాత శిశువుల సమస్యలకు ప్రీఎక్లాంప్సియా ప్రధాన కారణాలలో ఒకటిగా ఉన్నప్పటికీ, సకాలంలో రోగ నిర్ధారణ, సరైన నిర్వహణ ఫలితాలను గణనీయంగా మెరుగుపరిచాయి. కాబోయే తల్లులకు ముఖ్య సందేశం చాలా సులభం. ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దు.



**డాక్టర్ సునీత కోమట్లపల్లి**
సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, అబ్‌స్టేట్రిషియన్, ల్యాప్రోస్కోపిక్ సర్జన్
ఎంబీబీఎస్, డీఎన్‌బి, ఎఫ్ఎంఏఎస్, మాస్టర్స్ ఇన్ కాస్మెటిక్ గైనకాలజీ (ఐసీసీజీ)